# కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )

హైదరాబాద్
గురువారం
29-02-2024

వెల రూ.4/-
సంపుటి: 01 సంచిక: 15
పేజీలు: 04

Editor: Vanam Nagaiah


## హడలెత్తిస్తున్న పన్నులు..




వివరాలు 02లో..

# ఓఆర్ఆర్ టెండర్లపై విచారణ



## సీబీఐ లేదా అదే స్థాయి సంస్థతో దర్యాప్తునకు సీఎం ఆదేశం



హైదరాబాద్, కెరటం న్యూస్-ఫిబ్రవరి28:

**ఓఆర్ఆర్ టోల్ టెండర్లలో** జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని హెచ్ఎండీఏ అధికారులను సీఎం ఆదేశించారు. కనీస రేటు నిర్ణయించకుండా టెండర్లు ఎలా పిలిచారని ప్రశ్నించారు. టెండర్లలో ఏయే సంస్థలు పాల్గొన్నాయి? అవకతవకల్లో ఎవరెవరి ప్రమేయముంది? తదితర అన్ని కోణాల్లో దర్యాప్తు జరపాలని చెప్పారు. టెండర్లకు అనుసరించిన విధానాలు, ఫైళ్లు కదిలిన తీరు, జరిగిన అవకతవకలపై పూర్తి వివరాలను సమర్పించాలని హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్ ఆమ్రపాలిని ఆదేశిం చారు. ఈ వ్యవహారానికి సంబంధించిన ఫైళ్లు ఏవైనా మిస్సయినట్లు గుర్తిస్తే.. వెంటనే సంబంధిత అధికారులు, బాధ్యులైన ఉద్యోగులపై వ్యక్తిగతంగా కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. హెచ్ఎండీఏ నుంచి పూర్తి నివేదిక అందిన తర్వాత కేబినెట్లో చర్చించి, టెండర్ల వ్యవహారంపై సీబీఐ లేదా అదే స్థాయి దర్యాప్తు సంస్థతో విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### టెండర్ విధానంతో రూ.15వేల కోట్లకు పైగా నష్టం!

టెండర్లకు ముందు ఓఆర్ఆర్‌పై టోల్ కింద ఏడాదికి రూ.600 కోట్ల ఆదాయం వచ్చేదని అధికారులు సీఎంకు వివరించారు. అలాంటప్పుడు 30 ఏళ్లకు రూ.18 వేల కోట్ల వరకు ప్రభుత్వానికి మిగతా 2లో..



## 4న రాష్ట్రానికి ప్రధాని మోదీ

- ఆదిలాబాద్‌లో శంకుస్థాపనలు, సభ..
- 5న సంగారెడ్డి సభకు ప్రధాని


వివరాలు 02లో..




## హెచ్ఎండీఏలో విజిలెన్స్ సోదాలు

- హైరైజ్ అనుమతులపై కీలక ఫైళ్లు స్వాధీనం
- ఫైళ్లను సీజ్ చేసిన విజిలెన్స్ అధికారులు

వివరాలు 02లో..



## రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది

- వరుసగా ఐదో ఏడాది రైతు భరోసా అందిస్తున్నాం
- వైఎస్సార్ రైతు భరోసా పెట్టుబడి సాయం జమ
- బటన్ నొక్కి విడుదల చేసిన సిఎం జగన్

అమరావతి, కెరటం న్యూస్-ఫిబ్రవరి28:

**రైతు బాగుంటేనే రాష్ట్రం** బాగుంటుంది. వరుసగా ఐదో ఏడాది రైతు భరోసా అందిస్తున్నాం అని సిఎం జగన్ అన్నారు. వరుసగా ఐదో ఏడాది.. వైఎస్సార్ రైతు భరోసా పెట్టుబడి సాయం సొమ్మును రైతుల ఖాతాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జమ చేశారు. రబీ 2021-22, ఖరీఫ్-2022 సీజన్లకు గాను అర్హులైన రైతు కుటుంబాలకు సున్నా వడ్డీ రాయితీ సొమ్మును కూడా చెల్లించారు. ఈ రెండు పథకాలకు అర్హత పొందిన రైతు కుటుంబాల ఖాతాలకు సాయాన్ని సీఎం జగన్ తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి బటన్ నొక్కి మిగతా 2లో..

## నేడు డీఎస్సీ నోటిఫికేషన్!

### 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి జారీ

- గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు
- గ్రూప్-1 నోటిఫికేషన్ తరహాలో నిర్ణయం
- గతంలో దరఖాస్తు చేసిన అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు
- 5,089 పోస్టులకు గతంలో నోటిఫికేషన్
- అదనంగా 5973 పోస్టులతో తాజా ప్రకటన

హైదరాబాద్, కెరటం న్యూస్-ఫిబ్రవరి 28:

ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు శుభవార్త. రాష్ట్ర ప్రభుత్వం 11,062 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు గురువారం నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం ఉంది. మిగతా 2లో..



## ఎవరి పేరుమీద ఉన్నా సబ్సిడీ గ్యాస్!

- రేషన్‌కార్డులో తప్పనిసరిగా నమోదై ఉండాలి..
- రేషన్ కార్డే ప్రామాణికంగా 'మహాలక్ష్మి' పథకం
- సందేహాలకు పౌర సరఫరాలశాఖ స్పష్టత

హైదరాబాద్, కెరటం న్యూస్-ఫిబ్రవరి 28:

**మహాలక్ష్మి పథకంలో రూ.500కే** వంటగ్యాస్ సిలిండర్ పంపిణీ పథకం ఉన్న పలు సందేహాలకు పౌర సరఫరాలశాఖ స్పష్టతనిచ్చింది. మహిళల పేరు మీదే కాకుండా, కుటుంబ సభ్యుల్లో ఎవరిపేరుమీద గ్యాస్ కనెక్షన్ ఉన్నా కూడా వారిని లబ్ధిదారుల జాబితాలో చేర్చుతారు. అయితే గ్యాస్ కనెక్షన్ ఎవరి పేరు మీద ఉందో, సదరు వ్యక్తిపేరు రేషన్‌కార్డులో తప్పనిసరిగా మిగతా 2లో..





## మూసీ కబ్జాని పట్టించుకోరా

- భూకబ్జాలు చేసి 111 జీవో ఎత్తేశారు: కిషన్ రెడ్డి

హైదరాబాద్, కెరటం న్యూస్-ఫిబ్రవరి28:

హైదరాబాద్‌లోని మూసి పరివాహక ప్రాంత భూములు కబ్జాలకు గురవుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆ భూములను పేదలకు అద్దెకు ఇవ్వడం మిగతా 2లో..

## హాట్ సీటు.. ఖమ్మం

- అందిరి కన్నూ ఈ స్థానంపైనే..
- వీహెచ్, కుసుమ కుమార్‌ల దృష్టి
- ముగ్గురు మంత్రుల కుటుంబ సభ్యుల కర్చీఫ్
- తమకే కేటాయించాలంటున్న సీపీఐ

ఖమ్మం, కెరటం న్యూస్-ఫిబ్రవరి28:

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆశావహులకు ఖమ్మం సీటు హాట్ కేక్‌లా మారింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించడంతో కాంగ్రెస్ పార్టీకి ఇది గ్యారెంటీగా మారింది. దీంతో అందరి కన్నూ ఖమ్మంపై పడింది. కాటికి కాళ్లు చాపుకున్న వారు కూడా మేము సైతం అంటున్నారు. ఇక్కడ ప్రధాన పోటీదారుగా ఉన్న మాజీమంత్రి రేణుకాచౌదరి రాజ్యసభకు వెళ్లడంతో మరికొందరికి ఇప్పుడు ఈ సీటుపై కన్నుపడింది. మిగతా 2లో..



## కవిత కేసు విచారణ 13కు వాయిదా

న్యూఢిల్లీ, కెరటం న్యూస్-ఫిబ్రవరి28:

మహిళలను దర్యాప్తు సంస్థలు ఇంట్లోనే విచారించాలనే అంశంపై భారాస ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను సుప్రీం కోర్టు మార్చి 13కు వాయిదా వేసింది. మిగతా 2లో..

# హెచ్ఎండీఏలో విజిలెన్స్ సోదాలు

హైదరాబాద్, కెరటం న్యూస్-ఫిబ్రవరి28:

హెచ్ఎండీఏలో విజిలెన్స్ సోదాలు కలకలం రేపుతున్నాయి. హెచ్ఎండీఏ కార్యాలయంలో బుధవారం ఉదయం నుంచి విజిలెన్స్ సోదాలు కొనసాగాయి. 50 మంది స్పెషల్ టీమ్‌తో సోదాలు చేపట్టారు. గత ప్రభుత్వంలో అనుమతి ఇచ్చిన ఫైల్స్‌ను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మైత్రీవనం నాలుగో అంతస్తులో ఉన్న అన్ని ఫైల్స్‌ను విజిలెన్స్ సీజ్ చేసింది. అంతేకాకుండా.. స్వర్ణజయంతి కాంప్లెక్స్‌లోని ఏడో అంతస్తులో కూడా తనిఖీలు చేస్తున్నారు. అరెస్ట్ వారెంట్‌తో వెళ్లిన విజిలెన్స్ నిఘా టీం.. హెచ్ఎండీఏ ఇద్దరు డైరెక్టర్లు గతంలో అనుమతించిన ఫైల్స్‌పై ఆరా తీశారు. ఆన్‌లైన్ డేటా నుంచి చెరువులు మాయంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. నాలుగు రోజుల క్రితమే దాడులు జరుగుతాయని జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అధికారులను ముందే హెచ్చరించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 3,500 చెరువుల డాటా ఆన్‌లైన్‌లో ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే చెరువుల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై చర్యలకు రంగం సిద్ధమైంది. అక్రమ లే-అవుట్, బిల్డింగ్ అనుమతులపై దర్యాప్తు చేస్తున్నారు. హెచ్ఎండీఏలో కొన్ని రోజుల క్రితం ఏసీబీ కూడా దాడులు నిర్వహించింది. ఫైళ్లను పరిశీలించే క్రమంలో హెచ్ఎండీఏలోని ఘట్‌కేసర్, శంషాబాద్, శంకర్‌పల్లి జోన్‌లకు చెందిన ప్లానింగ్ అధికారులు, ఏపీఓలను తమ వద్దకు రప్పించి పలు అనుమతులపై ప్రశ్నల వర్షం కురిపించారు. ముఖ్యంగా 2018 నుంచి 2023 వరకు పని చేసిన హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ హయాంలో ఇచ్చిన హై రైజ్ భవనాల అనుమతులపై ఏసీబీ అధికారులు దృష్టి సారించారు. ఒకవైపు విజిలెన్స్ సోదాలు కొనసాగుతుండగానే.. మరోవైపు హెచ్ఎండీఏపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. అవినీతి వ్యవహారంపై సీఎం సీరియస్ అయ్యారు. పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. విజిలెన్స్ విచారణతో నిగ్గు తేల్చాలని నిర్ణయం తీసుకున్న సీఎం.. సమీక్షలో దాడులపై ఆరా తీశారు.

# 4న రాష్ట్రానికి ప్రధాని మోదీ..

హైదరాబాద్, కెరటం న్యూస్-ఫిబ్రవరి 28:

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణ పర్యటన ఖరారైంది. మార్చి మొదటి వారంలో ఆయన రాష్ట్రానికి రానున్నారు. 4, 5 తేదీల్లో ఆదిలాబాద్, సంగారెడ్డి బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. మార్చి 4న ఆయన నాగ్‌పూర్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్ ద్వారా ఆదిలాబాద్‌కు వస్తారు. పదేళ్ల తర్వాత ప్రధాని మోదీ ఆదిలాబాద్ పర్యటనకు వస్తున్నారు. అక్కడ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం బహిరంగ సభలో పాల్గొంటారు. ఆ తర్వాత నాందేడ్ చేరుకొని, అక్కడి నుంచి తమిళనాడు వెళ్లి చెన్నైలో ఓ కార్యక్రమంలో పాల్గొంటారు. అదే రోజు రాత్రికి హైదరాబాద్ చేరుకొని, రాజ్‌భవన్‌లో బస చేస్తారు. మార్చి 5న ఉదయం 11 గంటలకు సంగారెడ్డి చేరుకుంటారు. అక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని, శంకుస్థానలు చేస్తారు. మధ్యాహ్నం బహిరంగ సభలో పాల్గొంటారు. తర్వాత బేగంపేట విమానాశ్రయం నుంచి ఒడిసా వెళ్తారు. కాగా, 5న ప్రధాని మోదీ సభకు అనువైన ప్రాంతాన్ని బీజేపీ నాయకులు పరిశీలిస్తున్నారు. ఈ సభను సంగారెడ్డి లేదా పటాన్‌చెరు శివారులో నిర్వహించే అవకాశాలున్నాయని తెలిపారు. బహిరంగ సభా స్థలిపై గురువారం రాష్ట్రస్థాయి నాయకత్వం సంగారెడ్డిలో సమావేశమై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. పటాన్‌చెరు పట్టణ శివారులో ఔటర్ సర్వీస్ రోడ్డు పక్కన విశాల ప్రాంగణాన్ని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు రాణిరుద్రమదేవి, సంగప్ప, జిల్లా అధ్యక్షురాలు గోదావరి పరిశీలించారు.

# మూసీ కబ్జాని పట్టించుకోరా

(మొదటి పేజీ తరువాయి..)

లేదా అమ్మడం జరుగుతుందని దీంతో వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. అంబర్ పేట నియోజకవర్గంలో కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రక్షాళన పేరుతో ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి డబ్బులు వృథా చేసిందని ఫైర్ అయ్యారు. వందల ఎకరాలను కబ్జా చేసి 111 జీఓ ను ఎత్తివేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం భూములను ఆక్రమించి అగాడాలకు పాల్పడిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మజ్లిస్ పార్టీ నాయకులతో కలిసి లండన్ వెళ్తుందని విమర్శించారు. అక్కడి నదిని చూపించి దానిలాగా ప్రక్షాళన చేస్తామని చెప్తున్నారని అసలు నగరంలో మూసీ పరివాహక ప్రాంతాలను ఆక్రమించిందే మజిలీస్ పార్టీ అని ఆరోపించారు. హైదరాబాద్ ను రక్షించాల్సిన అవసరం ఉందని కిషన్ రెడ్డి చెప్పారు. ఇందుకు ప్రజలంతా ముందుకు రావాలన్నారు.

# కవిత కేసు విచారణ 13కు వాయిదా

(మొదటి పేజీ తరువాయి..)

ఈ పిటిషన్‌పై బుధవారం విచారణ జరగాల్సి ఉంది. అయితే, కోర్టు సమయం ముగియడంతో తదుపరి విచారణను త్వరగా జరపాలని కవిత తరపు న్యాయ వాది కపిల్ సిబల్ కోర్టుకు విజ్ఞప్తి చేశారు. మార్చి 13న చూస్తామని ధర్మాసనం తెలిపింది. కాగా, మద్యం కేసులో విచారణకు రావాలని ఈడీ జారీ చేసిన నోటీసులను గతేడాది కవిత సవాలు చేశారు. గతంలో ఆమె పిటిషన్‌ను నళినీ చిదంబరం, అభిషేక్ బెనర్జీ కేసులతో జత చేసిన విషయం తెలిసిందే. పిటిషన్లపై విడివిడిగానే విచారణ చేపట్టనున్నట్లు గత విచారణలో జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం స్పష్టం చేసింది. 3 కేసులు వేర్వేరు అని, కలిపి విచారణ చేయడం సబబు కాదని ధర్మాసనం అభిప్రాయపడింది.

# ఓఆర్ఆర్ టెండర్లపై విచారణ

(మొదటి పేజీ తరువాయి..)

ఆదాయం వచ్చేదని కానీ కేవలం రూ.7,380 కోట్లకు ఐఆర్‌బీ కంపెనీకి ఎలా అప్పగించారని రేవంత్ ప్రశ్నించారు. హెచ్ఎండీఏ అనుసరించిన టెండర్ విధానంతో ప్రభుత్వం రూ.15 వేల కోట్లకు పైగా నష్టపోయిందని సమావేశంలో ప్రాథమికంగా అంచనా వేశారు. హెచ్ఎండీఏ రెండు కంపెనీలతో డీపీఆర్ తయారు చేయించగా, ప్రభుత్వ ఆదాయానికి నష్టం తెచ్చే డీపీఆర్‌ను ఎంచుకున్నారనే అభిప్రాయం వ్యక్తమైంది. దీంతో ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేయిస్తేనే నిజాలు బయటకు వస్తాయని సీఎం పేర్కొన్నారు. టెండర్ దక్కించుకున్న కంపెనీ ప్రభుత్వంతో చేసుకున్న కాంట్రాక్టు అగ్రిమెంట్‌ను చూపించి 49 శాతం వాటాను విదేశీ కంపెనీలకు అప్పగించిందని, విదేశీ కంపెనీలతో ఆ సంస్థ చేసుకున్న లావాదేవీలపై కూడా దర్యాప్తు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. హెచ్ఎండీఏ పరిధిలోని చెరువులు, కుంటలను పరిరక్షించాలని, అలాగే ల్యాండ్ పూలింగ్‌ను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. హెచ్ఎండీఏ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని, డిజిటల్, జీపీఎస్ విధానాలతో ఎక్కడ ఎంత స్థలముందో మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. ల్యాండ్ పార్శిల్స్, చెరువులు, కుంటలు ఆక్రమణకు గురి కాకుండా ప్రత్యేక అధికారులను నియమించాలని చెప్పారు. డీఐజీ స్థాయిలో ఒక ఐపీఎస్ అధికారిని నియమించాలని, ఇద్దరు ఎస్పీ ర్యాంకు అధికారులకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు. కాగా హెచ్ఎండీఏ పరిధిలో దాదాపు 8,374 ఎకరాల ల్యాండ్ పార్శిళ్లు ఉంటే.. అందులో 2,031 ఎకరాల పార్శిళ్లు వివిధ స్థాయిల్లో కోర్టు కేసుల్లో ఉన్నాయని అధికారులు తెలిపారు. హైదరాబాద్‌తో పాటు వరంగల్, కరీంనగర్ తదితర పట్టణాల లే అవుట్లలో కమ్యూనిటీ అవసరాలకు ఇచ్చిన స్థలాలు తమ ఆధీనంలోనే ఉన్నాయా? లేక ఆక్రమణకు గురయ్యాయా? వెంటనే సర్వే చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ స్థలాల్లో ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పాఠశాలల ఏర్పాటుకు ముందుకొచ్చే కార్పొరేట్ కంపెనీలు, పేరొందిన పాఠశాలల యాజమాన్యాలకు వీటిని అప్పగించాలని సూచించారు. స్థానికులైన పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులకు ఉచితంగా కనీసం 25 శాతం అడ్మిషన్లు ఇవ్వాలని చెప్పారు. ప్రపంచ స్థాయి టూరిస్ట్ ప్లేస్‌గా హుస్సేన్‌సాగర్ పరిసరాలు హుస్సేన్ సాగర్ పరిసర ప్రాంతాలను ఆహ్లాదకరమైన, అందమైన జోన్‌గా తీర్చిదిద్దాలని సీఎం అధికారులకు ఆదేశించారు. ఇటు అంబేడ్కర్ విగ్రహం, ఎన్టీఆర్ పార్కు, తెలంగాణ అమరుల జ్యోతి నుంచి అటు నెక్లెస్ రోడ్డు, ఇందిరా పార్కు, సంజీవయ్య పార్కు వరకు ఉన్న మొత్తం ప్రాంతాన్ని ప్రపంచ స్థాయి సందర్శనీయ ప్రాంగణంగా తయారు చేయాలని సూచించారు. హుస్సేన్‌సాగర్ చుట్టూ ఉన్న ఆక్రమణలను తొలిగించాలన్నారు.

దుబాయ్ తరహాలో స్కై వాక్ వే, ఫుడ్ స్టాళ్లు, చిల్డ్రన్ అమ్యూజ్మెంట్ జోన్, గ్రీనరీ, ల్యాండ్ స్కేప్‌లను అభివృద్ధి చేయాలని సూచించారు. అవసరమైతే ఈ ప్రాంతంలో వాహనాల రాకపోకలను మరో రూట్‌కు మళ్లించి పర్యాటక జోన్‌గా మార్చాలని చెప్పారు. వెంటనే అంతర్జాతీయ స్థాయి కన్సెల్టెన్సీలతో ఈ ప్రాజెక్టు నమూనాలు తయారు చేయాలని ఆదేశించారు. సీఎస్ శాంతికుమారి, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్ ఆమ్రపాలి తదితరులు సమీక్షలో పాల్గొన్నారు.

# నేడు డీఎస్సీ నోటిఫికేషన్!

(మొదటి పేజీ తరువాయి..)

ఇందుకోసం గత ప్రభుత్వం 5,089 పోస్టులతో జారీ చేసిన నోటిఫికేషన్‌ను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ అధికారులు బుధవారం ప్రకటన విడుదల చేశారు. గత నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం గత ప్రభుత్వం 5,089 పోస్టులతో 2023 సెప్టెంబరు 6వ తేదీన నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో సుమారు 1.77 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మెగా డీఎస్సీ నిర్వహిస్తామని ప్రకటించింది. ఈ మేరకు కొత్తగా మరో 5,973 ఖాళీ పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపింది. వీటితో కలిపి మొత్తం పోస్టుల సంఖ్య 11,062కు చేరింది. కాగా, కొత్త పోస్టులతో అనుబంధ నోటిఫికేషన్ జారీ చేస్తారన్న ప్రచారం జరిగినా.. మొత్తం పోస్టులకు కలిపి మళ్లీ నోటిఫికేషన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసింది. ఇటీవల గ్రూపు-1 పోస్టుల భర్తీలోనూ గత నోటిఫికేషన్‌ను రద్దు చేసి, కొత్త నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం టీచర్ పోస్టుల విషయంలోనూ ప్రభుత్వం అదే విధానాన్ని అనుసరించింది. అయితే గతంలో దరఖాస్తు చేసిన అభ్యర్థులెవరూ మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేకుండా నిర్ణయం తీసుకుంది. కొత్త అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొంది.

# త్వరలో అర్హులందరికి కొత్త రేషన్ కార్డులు

**- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

హైదరాబాద్, కెరటం న్యూస్-ఫిబ్రవరి28:

పదవులు, అధికారం శాశ్వతం కాదని, చేసిన పనులే చరిత్రలో నిలిచిపోతాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను క్రమంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఏది ఏమైనా ఇచ్చిన హామీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలతోపాటు ఇతర హామీలను కూడా నెరవేరుస్తామన్నారు. అలాగే త్వరలోనే అర్హులందరికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ధరణిలో సవరణలు చేసి ఎలాంటి సమస్యలు లేకుండా అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. ఖమ్మంలోని పాలేరు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో బుధవారం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్తో కలిసి లబ్దిదారులకు కల్యాణలక్ష్మి/షాదీముబారక్ చెక్కులను తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఆ తర్వాత మహమ్మదాపురంలో రూ.5 కోట్లతో నిర్మించనున్న గిరిజన మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల, వెంకటగిరిలో రూ.2.65 కోట్లతో నిర్మించనున్న గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియం పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన ఆరు హామీల్లో ఆర్టీసీ ఉచిత ప్రయాణ పథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచిందన్నారు. మరో రెండు హామీలు (ఉచిత విద్యుత్, రూ.500 సిలిండర్) కూడా అమల్లోకి తెచ్చారు. ప్రభుత్వం ఎంత కష్టమైనా హామీని నెరవేరుస్తుంది. ప్రజా పాలన కార్యక్రమంలో ఇచ్చిన దరఖాస్తుల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హులైన వారందరికీ రూ.500కే ఎల్పీజీ సిలిండర్ ఇస్తామని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ధరణి పేరుతో గత ప్రభుత్వం వేలాది ఎకరాలను ఆక్రమించిందని ఆరోపించారు. అర్హులైన కుటుంబాలకు త్వరలోనే తెల్ల రేషన్ కార్డులు జారీ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. మహిళలకు త్వరలోనే రూ.2,500 సాయం అందిస్తామని ఆయన అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చాలామంది పేదలకు రేషన్ కార్డులు అందక ఇబ్బందులు పడ్డారు. మునుగోడు, హుజూరాబాద్ ఉప ఎన్నిక సమయంలో కేసీఆర్ కీలక ప్రకటన చేశారు. కానీ ఎన్నికల కోడ్, ఇతరత్రా సమస్యల వల్ల సాధ్యపడలేదు. అయితే కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులోని కొన్ని పథకాలకు కార్డు అనుసంధానం తప్పనసరి కావడంతో చాలామంది వినియోగదారులు కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజా పాలనతో దరఖాస్తులు చేసుకున్నారు. ఇతర పథకాల కంటే రేషన్ కార్డు జారీ కోసమే ఎక్కువ అప్లికేషన్స్ రావడం గమనార్హం. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి కీలక అప్డేట్ ఇవ్వడంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

# రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది

(మొదటి పేజీ తరువాయి..)

జమ చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. మొత్తం 53.58 లక్షల మంది రైతన్నల ఖాతాల్లో రూ.1,078.36 కోట్లు జమ చేస్తున్నామని అన్నారు. కౌలు రైతులు, అటవీ, దేవాదాయ భూముల సాగు రైతులకు సాయం. 57 నెల్లలో రైతు భరోసా కింద అందించిన మొత్తం రూ.34,288 కోట్లు. మేనిఫెస్టోలో చెప్పిన దానికన్నా ఒక్కో రైతన్నకు అదనంగా రూ.17,500 ఇస్తున్నామని అన్నారు. మన ప్రభుత్వం వేసిన ప్రతీ అడుగూ కూడా రైతులు, రైతు కూలీలు బాగుండాలని వేశాం. క్రమం తప్పకుండా వైయస్సార్ రైతు భరోసా కింద సహాయాన్ని అందించాం. పెట్టుబడి సహాయంగా, రైతన్నకు దన్నుగా ఇది అందించాం. రాష్ట్రంలో దాదాపు 50శాతం లోపు రైతులన్నకున్న భూమి అర హెక్టారు లోపలే. హెక్టారు లోపల ఉన్న రైతులు 70 శాతం ఉన్నారు. ఈ పెట్టుబడి సహాయం వారికి ఎంతో మేలు చేసింది. వంద శాతం రైతులకు 80శాతం ఖర్చు రైతు భరోసా కింద కవర్ అయ్యింది. పేద రైతుల పక్షపాత ప్రభుత్వం మనది, దీనికి నేను గర్వపడుతున్నాను. సున్నా వడ్డీ కింద కూడా రూ.215.98 కోట్లు విడుదల చేస్తున్నాం. రుణాలు తీసుకుని క్రమం తప్పకుండా కట్టే రైతులకు మేలు చేస్తున్నాం.ఇప్పటివరకూ 84.66 లక్షల మంది రైతన్నలకు ఇప్పటి వరకూ అందించిన వడ్డీ రాయితీ 2,050 కోట్లు. మొత్తంగా రైతు భరోసా, సున్నా వడ్డీ కింద రైతులకు ఇవాళ విడుదలచేస్తున్న మొత్తం రూ.1,294.38 కోట్లు అందించాం. ప్రతీ అడుగులోనూ రైతన్నలకు తోడుగా నిలుస్తున్నాం. ప్రతీ పథకం దాదాపుగా పేద రైతు కుటుంబానికి అందుబాటులో ఉంచడం జరిగింది. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన దానికంటే ఏడాదికి రూ.12500 బదులు వేయి పెంచి రూ.13500 ఇచ్చాం. 50వేల స్థానంలో ఐదేళ్లలో రూ.67,500 ఇచ్చాం. చెప్పినదానికంటే ఎక్కువగా ఇచ్చిన ప్రభుత్వం మనది. రైతు కష్టం తెలిసిన ప్రభుత్వంగా ఈ ఐదేళ్లలో ముందుకు సాగాము. ప్రతీ సందర్భంలోనూ వారికి తోడుగా నిలిచామని అన్నారు. 9 లక్షల మంది రైతులకు 9 గంటలపాటు నాణ్యమైన కరెంటు ఇస్తున్నాం. ఉచిత విద్యుత్ కింద ప్రతి రైతుకు రూ.45వేల మేర మేలు జరుగుతుంది. ఏడాదికి దాదాపుగా రూ.9 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. రైతుల తరఫున ఉచిత పంటల బీమాకు ప్రీమియం కడుతున్న ఏకైక రాష్ట్రం మన రాష్ట్రం మనది. గతంలో ఎప్పుడూ కూడా రైతుల తరఫున ఎప్పుడూ బీమా ప్రీమియం చెల్లించలేదు. దేశంలో కూడా ఎక్కడా లేదు. రైతులకు ఎక్కడ కష్టం వచ్చినా ఏ సీజన్‌లో నష్టం జరిగితే అదే సీజన్ ముగిసేలోగా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాం. కేవలం ఈ ఐదేళ్లలో మాత్రమే ఇలా జరిగింది. ఇదొక విప్లవాత్మక మార్పు. నష్టం నుంచి రైతు తట్టుకుని నిలబడి తిరిగి పంటలు వేసుకునే పరిస్థితి రావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం విప్లవాత్మక చర్యగా దీన్ని అమలు చేసింది. గ్రామస్థాయిలో రైతు భరోసా కేంద్రాలను పెట్టాం. అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను రైతుకోసం పెట్టాం. రైతులకు ఇ-క్రాప్ చేస్తూ అన్నిరకాలుగా ఆదుకుంటున్నాం. విత్తనం నుంచి పంట అమ్మకం వరకూ కూడా రైతులను చేయిపట్టుకుని నడిపించాం. ఈ ఐదేళ్లకాలంలో మాత్రమే ఇలా జరిగింది. ఆక్వా రైతులకు రూ.1.5కే కరెంటు ఇస్తూ ఆదుకున్నాం. ఆక్వాజోన్లలో ఉన్న ఆక్వారైతులకు తోడుగా నిలిచాం. పాల సేకరణలో కూడా రైతులకు తోడుగా నిలిచాం. రూ.10-20ల వరకూ రైతులకు అధిక ధరలు వచ్చాయి. పాలసేకరణలో ఈ ఐదేళ్ల కాలంలోనే రైతులకు రేట్లు పెరిగాయి. సహకార రంగంలోనే దేశంలోనే అతిపెద్ద సంస్థ అయిన అమూల్‌ను తీసుకు వచ్చి ఈ రంగంలో పోటీని పెంచాం. తద్వారా రైతులకు మేలు జరిగింది. 100 సంవత్సరాల క్రితం భూ సర్వే జరిగింది. అప్పటినుంచి రికార్డులు అప్‌డేట్ కాకపోవడం, సబ్ డివిజన్లు జరక్కపోవడం జరిగింది. వివాదాలకు చెక్‌పడుతూ సమగ్ర సర్వే చేపట్టాం. రికార్డులను అప్‌డేట్ చేస్తూ రిజిస్ట్రేషన్ సేవలను గ్రామస్థాయిలో తీసుకు వచ్చాం. 34.77 లక్షల ఎకరాల మీద పూర్తి హక్కులను రైతులకు, పేదలకు కల్పించాం. గతానికి, ఈ ఐదేళ్ల కాలానికి తేడా గమనించాలని కోరుతున్నాను. 87,612 కోట్ల రూపాయలు రైతుల రుణాలు మాఫీచేస్తామని చంద్రబాబు చెప్పారు. బ్యాంకుల్లో బంగారం రావాలంటే బాబే ముఖ్యమంత్రి కావాలన్నారు. దీంతో రైతులు నమ్మి అధికారం ఇస్తే.. దారుణంగా మోసం చేశారు. బేషరుతుగా రుణాలు మాఫీచేస్తానని చెప్పి చివరకు రుణమాఫీ పత్రాలు ఇచ్చి మోసం చేశారు. చివరకు సున్నా వడ్డీ పథకాన్ని కూడా ఎగొట్టారు. చివరకు మన ప్రభుత్వమే చెల్లించింది. బాబు హయాంలో రైతన్నలు కట్టిన వడ్డీలు, చక్రవడ్డీలే ఏడాదికి దాదాపు రూ.5-6 వేల కోట్లు. అంత దారుణంగా చంద్రబాబు గతంలో మోసం చేశారు. మనం ఈ ఐదేళ్లలో వైయస్సార్ రైతు భరోసా కింద రూ.34వేల కోట్లు ఇచ్చాం. ధాన్యం కొనుగోలుకోసం రూ.65 కోట్లు ఖర్చు చేశాం. ఇదికాక రూ.1.2 లక్షల కోట్లు రైతున్నలకు వివిధ పథకాలు ద్వారా అందించాం అని సిఎం అన్నారు.

# ఎవరి పేరుమీద ఉన్నా సబ్సిడీ గ్యాస్!

(మొదటి పేజీ తరువాయి..)

నమోదై ఉండాలని పేర్కొంది. రేషన్ కార్డునే ప్రామాణికంగా తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం 'మహాలక్ష్మి' పథకాన్ని అమలుచేస్తున్న నేపథ్యంలో ఆ కార్డులో పేరున్న ఏవ్యక్తి పేరుమీద గ్యాస్ కనెక్షన్ ఉన్నా... వారికి వంటగ్యాస్ సబ్సిడీ పథకం వర్తింపజేయాలని నిర్ణయించింది. పథకానికి అర్హతలు ఉండికూడా లబ్ధిదారుల జాబితాలో పేరు లేనివారికోసం మరో అవకాశం కల్పించేందుకు సీఎం రేవంత్ నిర్ణయించారు. ఆయన ఆదేశాలమేరకు పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు నేడో, రేపో మార్గదర్శకాలు జారీకానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 90 లక్షల రేషన్ కార్డులుంటే, అందులో 64 లక్షల మందికే గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. వీరిలో 58 లక్షల మంది ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్నారు.దరఖాస్తు చేసుకున్న 58 లక్షల మందిలో సుమారు 40 లక్షల మందిని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే లబ్ధిదారులుగా ఎంపికచేసింది. ఎంపికైనవారిలో మహిళలతోపాటు గ్యాస్ కనెక్షన్ ఉన్న పురుషులు కూడా ఉన్నట్లు పౌరసరఫరాలశాఖ స్పష్టంచేసింది. లబ్ధిదారుల ఎంపిక రేషన్‌కార్డు, ప్రజాపాలన దరఖాస్తు, యాక్టివ్ గ్యాస్ కనెక్షన్ ప్రాతిపదికగానే జరిగింది. ఇదిలాఉండగా గ్యాస్ కనెక్షన్ ఉండి, ప్రజాపాలనలో దరఖాస్తుచేసుకున్నవారు కొందరిని లబ్ధిదారులుగా ఎంపిక చేయలేదు. తిరస్కరణకు గురైన కారణాలపై పౌరసరఫరాలశాఖ అధ్యయనం చేసింది. రేషన్‌కార్డులు లేనివారు, చనిపోయిన వారిపేరుతో ఉన్న గ్యాస్ కనెక్షన్ వాడుతున్న వారు, ఇతరుల దగ్గర గ్యాస్ కనెక్షన్ కొని వినియోగిస్తున్నవారు, ఎల్పీజీ కనెక్షన్ ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నవాళ్లు ఉన్నట్లు గుర్తించారు. ప్రజాపాలన దరఖాస్తులో రాసిన కస్టమర్ ఐడీ, వినియోగదారుల ఐడీతో గ్యాస్ కంపెనీల వద్ద ఉన్న వివరాలు ట్యాలీ కాకపోవటం, నెంబర్ మ్యాచింగ్ జరగకపోవటంతో తిరస్కరణకు గురైనట్లు గుర్తించారు. ఇలాంటివారికి మరో అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజాపాలనలో దరఖాస్తు చేసి ఉన్నందున... గ్యాస్ కనెక్షన్ వివరాలు, ఆధార్, రేషన్‌కార్డులు మరోసారి మండల రెవెన్యూ/పరిషత్ కార్యాలయంలో తీసుకునే ఏర్పాట్లు చేస్తోంది. ఈ ప్రక్రియ నిర్వహించటానికి కూడా కొన్ని మార్గదర్శకాలు రూపొందించాలని ప్రభుత్వం ఆదేశించటంతో... పౌరసరఫరాల భవన్‌లో అందుకు సంబంధించిన కసరత్తు జరుగుతోంది. నేడో, రేపో మార్గదర్శకాలు కూడా జారీచేసే అవకాశాలున్నాయి. అనంతరం మండల కార్యాలయాల్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభం అవుతుంది.

# హాట్ సీటు.. ఖమ్మం

(మొదటి పేజీ తరువాయి..)

అయితే అదిష్టానం ఎవరికి గ్రీన్ సిగ్నల్ ఇస్తుందన్నది పక్కన పెడితే ఎవరికి వారు తామే అర్హులమని కాంగ్రెస్‌లో ప్రచారం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తాజాగా సీనియర్ నేత విహెచ్ కూడా ముందు వరసలోకి వచ్చారు. నాకు అన్యాయం జరిగింది కనుక ఖమ్మం సీటు ఇవ్వాలన్నది ఆన అభిమతంగా ఉంది. ఇప్పటికే రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా వ్యవహరి స్తున్న ముగ్గురు మంత్రుల కుటుంబసభ్యులు టికెట్ రేసులో ఉండగా, ఇప్పుడు మరి కొన్ని కొత్త ముఖాలు తెరపైకి వస్తున్నాయి. తమకంటే తమకే అవకాశం కల్పించాలంటూ పార్టీ సీనియర్లు బహిరంగంగా కోరుతున్నారు. ఇలా ఖమ్మం టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న డజన్ మంది లీడర్లు ఎవరి ప్రయత్నాల్లో వారుంటే, పొత్తుల్లో భాగంగా ఈ సీటును తమకు కేటాయించాలని సీపీఐ పట్టుబడుతుండడం ఆసక్తి రేపుతోంది. మొత్తంగా ఖమ్మం పార్లమెంట్ కోసం కాంగ్రెస్‌లో పోటీ ఎక్కువయ్యింది. తొలుత ఇక్కడి నుంచి సోనియాను బరిలోకి దింపాలని రాష్ట్ర కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ మేరకు తీర్మానం కూడా చేసింది. అయితే అనూహ్యంగా సోనియా రాజ్యసబకు వెళ్లి పోయారు. కనుక ఆమె ఇక పోటీచేసే అవకాశం లేదు. ఒకవేళ ప్రియాంక ఓకే చెబితే ఇక పోటీ అన్నది ఉండదు. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ రాజకీయాల్లో ఉంటూ, సోనియా కుటుంబానికి వీరవిధేయుడిగా చెప్పుకునే వీహెచ్ కూడా ఖమ్మం సీటు కోసం పట్టుపడ్తున్నారు. తనకంటే అర్హతలెవరికి ఉన్నాయో చెప్పాలని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఇక కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జెట్టి కుసుమకుమార్ కూడా తాజాగా రేసులోకి వచ్చారు. హైదరాబాద్ సెంట్రిక్ గా పాలిటిక్స్ చేసే ఆయన, ఇటీవల ఖమ్మం డీసీసీ ఆఫీసులో ప్రెస్ మీట్ పెట్టి మరీ ఖమ్మం పార్లమెంట్ టికెట్ తనకివ్వాలని హైకమాండ్‌ను కోరారు. ఇక డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భార్య నందిని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్‌తో పాటు వ్యాపారవేత్త వీవీసీ రాజేందప్రసాద్ కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నారు. మాజీ కేంద్రమంత్రి రేణుకాచౌదరికి కాంగ్రెస్ ఇటీవల రాజ్యసభ సీటు కేటాయించడంతో ఆమె పోటీ నుంచి తప్పుకున్నారు. లేదంటే ఆమో కూడా రేసులో ఉండేవారే! మరోవైపు కామ్రేడ్లు కూడా ఖమ్మం సీటుపై కన్నేశారు. అసెంబ్లీ ఎన్నికల టైంలో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకొని, ఒక్క అసెంబ్లీ సీటుతో సరిపెట్టుకున్న సీపీఐ, ఇప్పుడు తమకొక పార్లమెంట్ సీటు కేటాయించాలనే డిమాండ్ పెట్టింది. రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్‌తో చర్చలు జరిపినప్పటికీ పొత్తులు, సీట్ల సర్దుబాటుపై నిర్ణయం హైకమాండ్‌దేనని ఇక్కడి లీడర్లు స్పష్టం చేసింది.

## ఘనంగా జరిగిన జడ్పీహెచ్ఎస్
# మడుపల్లి వార్షికోత్సవ వేడుకలు



(మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి)

మంగళవారం రాత్రి జెడ్ పి హెచ్ ఎస్ మడుపల్లి వార్షికోత్సవం జరిగింది ఈ వార్షికోత్సవ వేడుకలకు హెచ్ఎం శ్రీ చాట్ల సాధు సమాధానం అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా మధిర మున్సిపాలిటీ చైర్పర్సన్ శ్రీమతి ఎం లత ,వైస్ చైర్పర్సన్ విద్యాలత, కౌన్సిలర్లు టి వరలక్ష్మి , ఎం కళ్యాణి , ఎస్ఎంసి చైర్ పర్సన్ రాజేశ్వరి , చెరుకూరి వెంకటేశ్వరరావు సివిఆర్ చిట్స్ హైదరాబాద్, రామాచారి, గద్దె కృష్ణమూర్తి పిఎన్ఆర్ ట్రస్ట్, జల్లా కృష్ణారావు, మాజీ హెచ్ఎం కోలా పద్మావతి ,ఎస్. కె నాగూర్ వలి, ఓంకార్ కిరణ్ ,కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తోటమాల ఎఫ్రాయిమ్ రైల్వే కాంట్రాక్టర్ అతిధులుగా హాజరైనారు.ముఖ్యఅతిథి ఎం లత విద్యార్థులను ఉద్దేశించి సమయాన్ని వృధా చేసుకోకుండా చెడు అలవాట్లు బారిన పడకుండా ఇష్టపడి చదువుకొని అభివృద్ధి చెందాలని కోరారు విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ బహుమతుల ఖర్చు పదివేల 500 రూపాయలు టి ఎఫ్రాయిమ్ వితరణ చేశారు అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకుల్ని ఎంతగానో అలరించినాయి ఉపాధ్యాయులు తోట నరసింప రావు ,బూసా కోటేశ్వరరావు, కంచిపోగు ఆదాము, పి కిషోర్, ఎస్ రామిరెడ్డి, బాబురావు , కృష్ణయ్య ,బి చైతన్య, జ్యోతిర్మయి, బి రాణి, చిట్టిబాబు , డాన్స్ మాస్టర్ నాగరాజు పాల్గొన్నారు

## జనరల్ బాడీ సమావేశంను జయప్రదం
# చేయండి : భాగం హేమంతరావు



(మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి)

మధిర ఆర్ టీ సీ ఎంప్లాయిస్ యూనియన్ ఆఫీస్ లో బెజవాడ రవి బాబు అధ్యక్షతన జరిగిన సమావేశం లో హేమంతరావు మాట్లాడుతూ మార్చి 4 సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు ఖమ్మం ఎం బీ గార్డెన్స్ లో భారత కమ్యూనిస్ట్ పార్టీ సీపీఐ ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాల స్థాయి జనరల్ బాడీ సమావేశం జరుగుతుందని తెలిపారు.రానున్న పార్లమెంట్ ఎన్నికలలో సిపిఐ అనుసరించే రాజకీయ విధానం పై నిర్ణయం తీసుకునే ఈ సమావేశం లో ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో పాలేరు, ఖమ్మం, వైరా, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం, అశ్వారావుపేట, అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందరరెడ్డి, తోట రామాంజనేయులు, మండదపు రాణి, మధిర మండల కార్యదర్శి ఊట్ల కొండల రావు, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు. మొదలగువారు పాల్గొన్నారు.

## గార్ల మండలంలో సోనియా గాంధీ
# చిత్రపటానికి పాలాభిషేకం



కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుస్తామని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా వెంకట్ రెడ్డి, గార్ల పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ గార్లు అన్నారు, స్థానిక గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో నిన్న ప్రారంభించిన గృహలక్ష్మి గృహజ్యోతి పథకాలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సోనియా గాంధీ చిత్రపటానికి గార్ల మండల జడ్పిటిసి జాటోత్ ఝాన్సీలక్ష్మీ, జాతీయ శ్రీ శక్తి అవార్డు గ్రహీత శంషాద్ బేగం శ్రీమతి సోనియా గాంధీ గారికి చిత్రపటానికి పాలభిషేకం చేశారు,ఈ సందర్భంగా జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి, గార్ల పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ తాళ్లపల్లి కృష్ణ గౌడ్ గార్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్క గార్లు పది లక్షల ఆరోగ్య శ్రీ బీమా పథకం మరియు ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మరో రెండు పథకాలను నిన్న ప్రారంభించి రాష్ట్ర ప్రజలను అభివృద్ధి చేస్తుందని వారన్నారు, ఈ కార్యక్రమాలో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వార్డు సభ్యులు కోల కుమార్ గౌడ్, మాన్ సింగ్ నాయక్, పళ్ళ నర్సయ్య, పిల్లల మర్రి వీరాస్వామి మాలోత్ కిషన్ నాయక్, భూక్యా రామ్ కుమార్, వేషమల్ల రాజశేఖర్, మోహన్ నాయక్, చిన్ని, బొడ్డు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న బండి రేవులో నలుగురు
# పేకాట రాయుళ్లు అరెస్ట్

**32000 నగదు ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

కెరటం న్యూస్ ఫిబ్రవరి 28 దుమ్ముగూడెం

మండల పరిధి చిన్న బండిర గ్రామంలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను దుమ్ముగూడెం పోలీసులు అరెస్ట్ చేశారు గ్రామంలో జోరుగా పేకాట సాగుతుందని విశ్వవిద్యా సమాచారం పోలీసులు అందడంతో మంగళవారం అర్ధరాత్రి సమయంలో దుమ్ముగూడెం పోలీసులు గ్రామ శివారులో పేకాట స్థావరం పై దాడి చేసి పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు మరికొందరు వ్యక్తులు పేకాట స్థావరం వద్ద నుండి పారిపోయినట్లు దుమ్ముగూడెం పోలీసులు తెలిపారు. పట్టుబడిన జూదరుల వద్ద నుండి రూ 32030 రూపాయల నగదు , 3 ద్విచక్ర వాహనాలు పేకలను స్వాధీనం చేసుకుని దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసినట్లు సి ఐ అశోక్ కుమార్ తెలిపారు

# చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు యువకుడు మృతి



కెరటం న్యూస్-నేలకొండపల్లి 28

చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు ఓ యువకుడు మృతి చెందిన ఘటన మంగళవారం రాత్రి మండలంలోని చెరువు మాదారం గ్రామంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన చెరువులో గత కొద్ది రోజులుగా చేపల సొసైటీ పాలకవర్గం ఆధ్వర్యంలో చేపల వేట చేపట్టారు మంగళవారంతో చెరువులోని చేపలు పట్టే కార్యక్రమాన్ని సొసైటీ పాలకవర్గం పూర్తి చేశారు. గ్రామానికి చెందిన దాసరి శివ అనే యువకుడు చెరువులో ఎక్కడైనా మిగిలిపోయిన చేపలు దొరుకుతాయనే ఆశతో మంగళవారం రాత్రి చేపల వేటకు వెళ్లాడు. బుధవారం ఉదయం గ్రామానికి చెందిన జాలర్లు ఈ డుబోయిన చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లిన క్రమంలో శివ మృతదేహం కనిపించడంతో కుటుంబ సభ్యుల కు సమాచారం ఇచ్చారు. గ్రామానికి చెందిన దాసరి నాగేశ్వరరావు భాగ్యమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు వారిలో శివ చిన్న కుమారుడు. తండ్రి చాలా కాలం క్రితమే చనిపోవడంతో తల్లి, ఇద్దరు కుమారులు కూలి పనులు చేసు కుంటూ జీవన సాగిస్తున్నారు. విషయం తెలుసుకున్న పోలీ సులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టు మార్టం నేలకొండపల్లికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా డాక్టర్ బోడేపూడి
# శ్రీకాంత్ జయంతి



- మెగా రక్తదాన శిబిరం సక్సెస్
- ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని, మంత్రి తుమ్మల
- భారీగా హాజరైన నగర ప్రముఖ డాక్టర్లు, నగర ప్రముఖులు, యువకులు

(ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్)

అందరికీ సుపరిచితుడు, పేద ప్రజల డాక్టర్ గా పేరొందిన చిన్న పిల్లల వైద్యులు అమరజీవి బోడెపూడి శ్రీకాంత్ 55వ జయంతి వేడుకల సందర్భంగా నగరంలోని బాలాజీ నగర్ నిఖిల్ హాస్పిటల్ వద్ద భారీ వైద్య శిబిరాన్ని కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో వాళ్ళు మాట్లాడుతూ బోడెపుడి శ్రీకాంత్ ప్రజా వైద్యుడిగా అనేక సేవలు జిల్లాలో ప్రజలతో పాటు జిల్లా పరిసర ప్రాంత ప్రజానికానికి చాలా దగ్గర వాడని వారన్నారు. వారు అనారోగ్య కారణం చేత మనందరికీ దూరమైనప్పటికీ ఇంకా మన మధ్య ఉన్నట్టుగా ఉందని వారు పేర్కొన్నారు. వారు యావత్ కుటుంబం మొదటి నుంచి పేదల కోసం ఈ




పని చేసిందని వారు కొనియాడారు. కుటుంబ సభ్యులతో కలిసి బోడపూడి శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తల సేమియా బాధిత పిల్లల కోసం 121 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బోడెపుడి శ్రీకాంత్ సతీమణి మాధురి, కుమారుడు శశాంక్, కుమార్తె వినీల మరియు ప్రముఖ వైద్యులు సి. భారవి, యాలమాచలి రవీంద్ర నాథ్, కురపాటి ప్రదీప్, అసాధారణ, సుమంత్, సురేష్ బాబు, పరుచూరి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కమర్త మురళి, సాద రమేష్ రెడ్డి, సీపీఎం నాయకులు యర్రా శ్రీకాంత్, వై విక్రమ్,బండి రమేష్, ఎస్. నవీన్ రెడ్డి, జబ్బార్, తిరుపతి రావు, శశాంక్ మిత్రులు యల్లంపల్లి సందీప్, తమ్మినేని సంఘ మిత్ర, తమ్మినేని శివ, సాకేత్, యువజన, విద్యార్థి సంఘ నాయకులు బషీరుద్దీన్, చింతల రమేష్, ప్రవీణ్తదితరులు పాల్గొన్నారు.


## రెండు సార్లు రాష్ట్రపతిగా చేసిన
# ఏకైక వ్యక్తి బాబు రాజేంద్ర ప్రసాద్



- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్
- జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బాబు వర్ధంతి వేడుకలు

(ఖమ్మం టౌన్, కెరటం న్యూస్)

1950,1957 లో రెండు సార్లు రాష్ట్రపతిగా చేసిన ఏకైక వ్యక్తి గా బాబు రాజేంద్ర ప్రసాద్ నిలిచారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ తెలియాజేశారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో బాబు రాజేంద్ర ప్రసాద్ గారి 61వ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా, నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటాలకు పుల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ..భారతీయ రాజకీయ నాయకునిగా భారత జాతీయ కాంగ్రెస్ లో భారత స్వాంతంత్ర్యోద్యమ కాలంలో చేరాడని గుర్తు చేశారు. బీహార్ లో ప్రముఖ నాయకునిగా ఎదిగి మహాత్మాగాంధీ మద్దతుదారునిగా 1931 లో జరిగిన ఉప్పు సత్యాగ్రహం, 1941లోజరిగిన క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలుశిక్ష అనుభవించాడని తెలిపారు. 1946 ఎన్నికల తరువాత ఆహారం, వ్యవసాయం శాఖకు భారత ప్రభుత్వంలో మంత్రిగా వ్యవహరించాడని భారత రాజ్యాంగ నిర్మాణ శిల్పి 1948 నుండి 1950 వరకు భారత రాజ్యాంగ ముసాయిదా తయారీ కోసం ఏర్పరచబడిన సంఘానికి అధ్యక్షత వహించాడని అన్నారు. 1950లో భారతదేశం గణతంత్ర రాజ్యంగా అవతరించిన తరువాత అతడు రాగ్యాంగ పరిషత్తు ద్వారా మొదటి రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డాడని 1951 సార్వత్రిక ఎన్నికల తరువాత అతడు మొదటి భారత రాష్ట్ర పతిగా ఎన్నుకోబడ్డాడని ఒక రాష్ట్రపతిగా అతడు పక్షపాత ధోరణి లేకుండా, ఉన్నత పదవులలో ఉన్నవారు స్వతంత్రంగా వ్యవహరించేందుకుగాను కాంగ్రెస్ పార్టీ రాజకీయాల నుండి వైదొలగి కొత్త సంప్రదాయాన్ని నెలకొల్పాడు. ఈ పదవి అలంకారప్రాయ మైనదైనప్పటికీ అతడు భారతదేశంలో విద్యాభివృద్ధిని ప్రోత్సహించేందుకు గాను అప్పటి ప్రధానమంత్రి జవాహర్ లాల్ నెహ్రూ కు వివిధ సందర్భాలలో సలహాలనిచ్చేవాడని అన్నారు. దేశానికి ఆయన చేసిన సేవ నేటికీ స్ఫూర్తి దాయకంగా ఉందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, దుద్దుకూరి వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, బ్లాక్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, దిరిసాల వేంకటేశ్వరరావు, భూక్యా బాలాజి నాయక్ , మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, గజ్జి సూర్యనారాయణ,నగర మైనారిటీ,%ూ% సెల్ అద్యక్షులు షేక్ అబ్బాస్ బేగ్, శంకర్ నాయక్, దివ్య, నూకారపు వేంకటేశ్వర్లు, గడ్డం వెంకటయ్య, గాదర్ బాబు,%% శ్రీశైలం, అబ్దుల్ రహమాన్, దీపక్ నాయక్, సంపటం నరసింహారావు, మస్తాన్, బండి నాగేశ్వరరావు, మహమూద్, ఇబ్రాహీం, దోసపాటి కిరణ్,తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఖమ్మం డిసిఓకు సన్మానం

(ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి)

జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఖమ్మం ప్రధాన కార్యాలయం నందు ఈరోజు జరిగిన పాలక్ వర్గ సమావేశానికి మొదటిసారిగా విచ్చేసిన సందర్భంగా మురళీధర్ ని ఘనంగా సన్మానించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు. ఈ కార్యక్రమంలో డిసిసి బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్నాటి అప్పయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ తాతా మధు

కొణిజర్ల, కెరటం న్యూస్



పెద్ద గోపతి గ్రామానికి చెందిన ఎల్నాటి అప్పయ్య గారు ఇటీవల మరణించిన విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్సీ, తాతా మధుసూదన్ ఈ కార్యక్రమంలో కార్యదర్శి వై చిరంజీవి ఏలూరి శ్రీనివాసరావు, బోడపోతుల బాబు ,తుళ్లూరి చిన్న పుల్లయ్య, కిలారు కిరణ్ మండల పార్టీ నాయకులు స్థానిక నాయకులు పాల్గొనడం జరిగింది.

## పలు కుటుంబాలను పరామర్శించిన
# ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టి రంగారావును టిఆర్ఎస్ పార్టీ జెడ్పిటిసి ఎండపల్లి వరప్రసాద్ ను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుఎల్నాటి అప్పయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ రావు ఈ సందర్భంగా ఆయా కుటుంబ సభ్యులతో మాట్లాడి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. పెద్ద గోపతి గ్రామానికి చెందిన ఎల్నాటి అప్పయ్య ఇటీవల మరణించిన విషయాన్ని తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అదేవిధంగా ఖమ్మం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శెట్టి రంగారావు ప్రమాదంలో కాలు విరుగగా వారిని అదేవిధంగా ఖమ్మం రూరల్ జడ్పిటిసి ఎండపల్లి వరప్రసాద్ కు ఇటీవల కంటి చికిత్స జరిగిందని తెలిసి వారిని కూడా ఎమ్మెల్సీ, తాతా మధుసూదన్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకు నాగభూషణం, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం వేణు, కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం, కార్యదర్శి వై చిరంజీవి, ఏలూరి శ్రీనివాసరావు, బోడపోతుల బాబు, తుళ్లూరి చిన్న పుల్లయ్య,







కిలారు కిరణ్ మండల పార్టీ నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### ప్రశాంతంగా జరిగిన ఇంటర్మీడియట్

# మొదటి రోజు పరీక్షలు

- 282 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరు



**కెరటం న్యూస్ ఫిబ్రవరి 28 దుమ్ముగూడెం**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రారంభం అయ్యాయి ఇందులో భాగంగా దుమ్ముగూడెం మండలం దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రంలో మొదటిరోజు బుధవారం జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రంలో దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల కుచెందిన, దుమ్ముగూడెం కస్తూరిబా గాంధీ కళాశాలకు చెందిన , ములకపాడు టెక్నో ఒకేషనల్ కళాశాలకు చెందిన మొత్తం 305 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసి ఉంది కాగా 282 మంది విద్యార్థిని విద్యార్థులు మొదటి రోజు పరీక్షలకు హాజరయ్యారు వివిధ కారణాలతో 23 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదు మొదటి రోజు పరీక్షలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా జరిగాజరిగినట్లు పరీక్షా కేంద్రం చీఫ్ సూపర్డెంట్ ఎల్ వెంకటేశ్వర్లు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా పవన్ కుమార్ లు తెలిపారు దుమ్ముగూడెం ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని దుమ్ముగూడెం మండల తాసిల్దార్ చంద్రశేఖర్ దుమ్ముగూడెం ఎస్ ఐ కేశవ్ లు సందర్శించి విద్యార్థులు పరీక్షలు రాసే తరగతి గదులను పరిశీలించారు వీరితో పాటు స్థానిక మండల రెవెన్యూ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ నరసింహారావు లు దుమ్ముగూడెం ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రంలో సిట్టింగ్ స్క్వాడ్ గా వ్యవహరించారు

### మహాజన సమితి మహిళా అధ్యక్ష కార్యదర్శులుగా

# కుంజ దేవిశ్రీ, ఇసంపల్లి శృతిలయలు

**కెరటం న్యూస్ ఫిబ్రవరి 28.దుమ్ముగూడెం**

దుమ్ముగూడెం మండల మహాజన సమితి మహిళా అధ్యక్ష కార్యదర్శులుగా కుంజా శ్రీదేవి ఇస్సాంపల్లి శృతిలయలను మహాజన సమితి మహిళా ఆదివాసిరాష్ట్ర ఉపాధ్యక్షులు కంగాల రమ ణకుమారి ఆదేశాల మేరకు నియమించినట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాటిబోయిన కనక పెద పాటి కామాక్షి లు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన దుమ్ముగూడెం మం డలం అధ్యక్ష కార్యదర్శులు కుంజా దేవిశ్రీ , ఇసంపల్లి శృతిలయ లు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళ పైన జరుగుతున్న అఘాయిత్యాలపై ప్రభుత్వం ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు మహిళలపై దాడులు జరగటానికి మద్యం విచ్చలవిడి అమ్మకాలే కారణమని మద్యం వల్ల యువకులు చెడిపోతున్నారని డ్రగ్స్ మాఫియా గంజాయి





సిగరెట్ వంటి మారకద్రవ్యాలు వలన విద్యార్థులు యువకులు వాటికి బానిసలై అనేక నేరాలకు అత్యాచారాలకు కారణమవుతున్నారని అన్నారు ప్రైవేట్ రంగాల్లో పనిచేస్తున్న మహిళలకు రక్షణ కల్పించాలని నిరుద్యోగ మహిళలకు గౌరవ వేతనంగా నెలకు 3000 అందించాలని ఉద్యోగ భద్రత నిరుద్యోగ భృతి తక్షణమే కల్పించాలని వారు అన్నారు. దుమ్ముగూడెం మండలం మహాజన సమితి మండల మహిళా అధ్యక్ష కార్యదర్శులుగా నియమించినందుకు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కంగాల రమణకుమారికి జిల్లా అధ్యక్ష కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు

### పార్లమెంటరీ పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ

# సమావేశంలో పాల్గొన్న ఎంపీ నామ



- కేంద్ర ప్రభుత్వానికి నామ విలువైన సూచనలు
- కమిటీ చైర్మన్‌ను సన్మానించిన ఎంపీ నామ

**(న్యూఢిల్లీ బ్యూరో, ఫిబ్రవరి 27, కెరటం న్యూస్)**

పార్లమెంటరీ కమిటీ హాలులో కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్ గంగ్వార్ అధ్యక్షతన బుధవారం జరిగిన పార్లమెంటరీ పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ ఆఖరి సమావేశంలో కాగ్ అంశాలతో పాటు మహానగర్ టెలికాం లిమిటెడ్ ఎస్టేట్ మేనేజ్మెంట్ తదితర కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించి, కేంద్ర ప్రభుత్వానికి పలు కీలక సూచనలు చేసినట్లు కమిటీ సభ్యులు , బీఆర్ఎస్ పార్టీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన అన్ని కమిటీ సమావేశాల్లోనూ ఎన్నో ముఖ్య అంశాలపై చర్చించి, కేంద్ర ప్రభుత్వానికి పలు సూచనలు చేయగా ఆయా నివేదికలను పార్లమెంట్ కు సమర్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఇది 17వ లోక్ సభకు ఆఖరి పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ సమావేశామని నామ తెలిపారు.ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ ను నామ నాగేశ్వరరావు శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందించారు. కార్యక్రమంలో ఎంపీ నామ నాగేశ్వరరావు తో పాటు పలువురు కమిటీ సభ్యులు, సంబంధిత ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సారలమ్మ దేవత నిసానులు గద్దెలకు రాక



- మారాయి గూడెం చిన్న మేడారం రెండో రోజు జాతర

**(కెరటం న్యూస్ ఫిబ్రవరి 28 దుమ్ముగూడెం)**

ఆదివాసీల వనదేవతలైన సమ్మక్క సారలమ్మ చిన్న మేడారం మారాయి గూడెం గ్రామంలో మంగళవారం ప్రారంభం కాగా జాతర రెండో రోజైన బుధవారం ఒక పొద్దు రాత్రి సారలమ్మ దేవత నిశానులను సమ్మక్క సారలమ్మ గద్దెల వద్దకు చేరాయి ముందుగా కుంజవారి ఇంటి ఇలవేల్పులు తుర్రం వారి ఇంటి ఇలవేల్పులు వర్స వారి ఇంటి ఇలవేల్పులు కంగాల ఇంటి ఇలవేల్పులు కొర్స వారి ఇంటి ఇలా వేల్పుల మారాయి గూడెం చిన్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వద్దకు చేరుకున్నాయి అనంతరం జాతరకు వచ్చిన ఇలవేల్పుల కర్రలతో దేవర బాలలైన సోడి శాంతమ్మ మడకం అచ్చమ్మ లు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలు ఊరేగింపుగా వెళ్లి మారాయిగూడెం గ్రామ పూజారి ఆఫ్క చిట్టి ఇంటి వద్దకు చేరుకొని పూజలు నిర్వహించి ఊరేగింపుగా సారలమ్మ ను మేళ తాళాలతో గిరిజన సాంప్రదాయా నృత్యాలతో సందడి వాతావరణం లో అత్యంత నిష్టతో గద్దెల వద్దకు తీసుకువచ్చారు ఈ సందర్భంగా పలువురు మహిళలకు పూనకాలు దెవర్లు రాగ సమ్మక్క సారలమ్మ గద్దెలవద్ద ఆడి పాడి తల్లులను సంతోష పరిచారు అనంతరం భక్తులు సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు రెండో రజు జాతర కార్యక్రమంలో దేవర బాలలైన సోడి శాంతమ్మ మడకం అచ్చమ్మల తోపాటు ఆలయ కమిటీ సభ్యులు పూజారులు పెద్దలు అపక వీర్రాజు అపకా శ్రీను సోడి ధర్మయ్య అప్క వెంకటేశ్వర్లు మడకం ప్రసాదు గ్రామ మహిళలు యువత పాల్గొన్నారు

### శ్రీ ఆదర్శలో ఘనంగా

# సైన్స్ దినోత్సవ వేడుకలు



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి**

చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువను పెంచుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన పలు సైన్స్ ప్రయోగాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు రోబో, గ్రాస్ కట్టర్, బ్లడ్ గ్రూప్ టెస్టింగ్ , పర్యావరణ పరిరక్షణ, ట్రాఫిక్ సిగ్నల్స్, ఆటోమేటిక్ వాటర్ సెల్లింగ్ మిషన్ వంటి ప్రయోగాలు చేపట్టారు. సైన్స్ వినియోగం పట్ల విద్యార్థులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మానవాళి మనుగడకు సైన్స్ ప్రధాన కారణమన్నారు. ఈ సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, సైన్స్ ఉపాధ్యాయులు సుధీర్, జ్యోతి, రాశి, గోపీచంద్, రేణుక, వినీల, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### విశ్రాంతి పీతాధిపతులు

# రెవ.మైసల్ పాల్ పుట్టినరోజు వేడుకలు



**(ఖమ్మం టౌన్, కెరటం న్యూస్)**

విశ్రాంతి పీతాధిపతులు రెవ.మైసల్ పాల్ పుట్టినరోజు సందర్భంగా నగరంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు . దీంట్లో భాగంగా బోనకల్ శాంతి నిలయంలో అన్నదాన కార్యక్రమం . అలాగే వికలాం గులకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు .ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో హెూలీ స్పిరిట్ కన్స్ట్రక్షన్ వ్యవస్థాపకులు పసలపూడి రమేష్, వి మోహన్ రావు, కె సుదర్శనరావు, ఇ శ్రీనివాసరావు, కె.వి.ఆర్, జి.చిరంజీవి, టీ.దశరథ, జి. నరసింహారావు, జి.జనార్ధన్ రావు, ఏ.ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



# భాగం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రి పంపిణీ

**(బోనకల్, కెరటం న్యాయం ప్రతినిధి)**

భాగం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. నిర్వాహకులు ఎన్ఆర్ఐ భాగం రాకేష్ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను ప్రకటించారు. మండలంలోని ఆరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు స్కేల్స్ పంపిణీ చేశారు. ఫౌండేషన్ సభ్యులు భాగం రాధాకృష్ణ విద్యార్థులకు వీటిని అందజేశారు. పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండలంలో ప్రథమ, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులకు నగదు బహుమతిని ప్రకటించారు. బోనకల్ చిరునోముల బ్రాహ్మణపల్లి కలకోట ఆళ్లపాడు మోటమర్రి ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఈ సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచనలు చేశారు. సేవ సేవా ఫౌండేషన్ సభ్యులకు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగం పాపారావు రాజేంద్రప్రసాద్ భాగం నాగేశ్వరరావు గండ మాల రాయప్ప పారా వెంకట మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సన్నాహక సమేవేశాన్ని జయప్రదం చేయండి...

**(కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి)**



గురువారం సాయంత్రం 5 గంటలకు ఇల్లందు పట్టణంలోని సింగరేణి మైదానంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహించే ఇల్లందు నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావే శానికి రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు మానుకోట పార్లమెంట్ ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు శ్రీ కోరం కనకయ్య , మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ గార్లు ముఖ్య అతిథులుగా చేస్తున్నారని గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు తెలిపారు,కావున గార్ల మండలంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, జడ్పీటీసీ, ఎంపీపీ, సొసైటీ చైర్మన్, ఎంపీటీసీ,లు సొసైటీ డైరెక్టర్లు సర్పంచులు వార్డు సభ్యులు, బూత్ కమిటీల సభ్యులు, జిల్లా మరియు మండల నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని రామారావు కోరారు...



# గార్ల మండలంలో టైలర్స్ డే వేడుకలు

**(కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి)**

గార్ల మండల కేంద్రంలోని మ్యాక్స్ టైలర్ షాప్ వద్ద ప్రపంచ టైలర్స్ డే వేడుకలు టైలర్స్ సంఘం మండల అధ్యక్షులు పాలడుగు లక్ష్మణ్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గార్ల పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, గార్ల జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మి గార్లు పాల్గొని కుట్టు మిషన్ కనిపెట్టిన జర్మనీ దేశానికి చెందిన విలియమ్స్ హెూవే చిత్రపటానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు, అనంతరం గార్ల పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ గారు మాట్లాడుతూ 168 సంవత్సరాల క్రితం సూది దారం ఉపయోగించి చేతితో తమకు అవసరమైన దుస్తులను కుట్టుకునేవారని ఆ సమయంలో జర్మనీ దేశానికి చెందిన విలియమ్స్ హెూవే తన భార్య దుస్తులు కుట్టుకునేందుకు పడుతున్న ఇబ్బందిని గమనించి సుమారు 11 నెలలు శ్రమించి కుట్టు మిషన్ ఆవిష్కరించారని తెలిపారు,నేటి సమాజంలో రెడీమేడ్ దుస్తులకు దర్జీలు కుట్టిన దుస్తులకు ఎంతో తేడా ఉంటుందని బట్టలను అందంగా మలిచి, కత్తిరించి వ్యక్తుల అందాన్ని ఆత్మగౌరవాన్ని నిలిచే విధంగా దుస్తులు ఉంటాయని టైలర్స్ డే సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, ఇల్లందు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పానుగంటి రాధాకృష్ణ, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి ఖదీర్ బాబా, గార్ల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ, ఉపాధ్యాయ సంఘం నాయకులు మాలోత్ శివ నాయక్, టైలర్స్ సంఘం కార్యదర్శి బిక్షం, టైలర్స్ శ్రీను, తిరుమలరావు, లక్ష్మణ్ శ్రీరాములు, నరేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఏకలవ్య పాఠశాల ఆర్‌సివోను సస్పెండ్ చేయాలి : ఏస్‌పిఏవి ఎస్‌పి డిమాండ్

**(కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి)**

ఇటివల గత కొన్ని రోజుల క్రితం ప్రభుత్వ అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో కొన్ని ఏకలవ్య మోడల్ పాఠశాలలలో సేవాలాల్ జయంతిని జరుపుకునేందుకు ప్రోత్సహించిన ఏకలవ్య మోడల్ పాఠశాలల ఆర్ సి ఓ ని సస్పెండ్ చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ సంఘాలు డిమాండ్ చేశాయి ఈ విషయంపై నివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో గతంలోనే భద్రాచలం ఐటిడిఏ పిఓపి ఫిర్యాదు చేయడం జరిగిందని ఈ క్రమంలో సంత్ సేవాలాల్ జయంతి జరుపుకున్న దానిపై పై ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు కొన్ని ఆధారాలు సేకరించే క్రమంలో ఏకలవ్య మోడల్ స్కూల్స్ ఆర్ సి వో ప్రోత్సాహం తోనే జరుపుకోవడం జరిగిందని ఆరోపణలు వెలువడ్డాయనీ ఆ సంఘం డివిజన్ అధ్యక్షులు సోంది మల్లు దొర తెలిపారు. చరిత్ర లేనటువంటి ఇలాంటి జయంతిని ప్రభుత్వ గిరిజన పాఠశాలలో ఏవిధంగా జరుపుకుంటారు అని ప్రశ్నించారు ఏ కులానికి సంబంధించిన అధికారులు అర్ సి వోలు గా ఉంటే ఆ కులానికి సంబంధించిన పండగలు గిరిజన పాఠశాల లో జరిపిస్తున్నారని ఆరోపించారు ఏకలవ్య మోడల్ స్కూల్స్ పై ఇష్టారాజ్యంగా వ్యవహారం చేస్తూ సంత్ సేవాలాల్ జయంతి జరుపకోడానికి కారకుడైన ఆర్ సి వో పై విచారణ జరిపి చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని త్వరలోనే పూర్తి ఆధారాలతో పి వో గారిని ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కలుస్తామని హెచ్చరించారు



# అధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్న సండ్ర వెంకటవీరయ్య

**సత్తుపల్లి, కెరటం న్యూస్**



సత్తుపల్లి మండలం, బుగ్గపాడు గ్రామంలో అంగరంగ వైభవంగా ఆధ్యాత్మికంగా జరుగుతున్న అన్నపూర్ణ సహిత మోక్ష రుద్రేశ్వర స్వామి ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో సండ్ర వెంకట వీరయ్య గారు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమానికి విచ్చేసిన సండ్ర వెంకట వీరయ్య గారిని ఆలయ నిర్వాహకులు గ్రామ పెద్దలు మేళతాళాలతో ఘన స్వాగతం పలకగా ఆలయ అర్చకులు వేదమంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా అని తెలుపుతూ గ్రామాల్లో సంస్కృతి, సంప్రదాయాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవాన్ని త్రివేణి పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అనేక రకాలైన ప్రాజెక్టు నమూనాలను తయారుచేసి ప్రదర్శనకు ఉంచారు. సహజ నీటి శుద్ధి పద్ధతులు, కృత్రిమ అవయవాల నిర్మాణం రోబోటిక్ ఇంజనీరింగ్ టెక్నిక్స్ ఆహార పదార్థాల కల్తీ నివారణ శరీర అవయవాల పనితీరును తెలిపే మోడల్స్ ఇంకా అనేక రకాలైన జీవనమునాలను విద్యార్థులు ప్రదర్శించారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ సర్ సివి రామన్ భౌతిక శాస్త్రానికి చేసిన సేవకు గాను వారు పొందిన నోబెల్ బహుమతి ద్వారా ప్రపంచానికి భారతీయ శాస్త్రవేత్తల యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పారని ఇప్పుడున్న ఆధునిక వైద్య శాస్త్రానికి సర్ సివి రామన్ కనిపెట్టిన రామనఫిక్ అనేటువంటిది ఎంతో ఉపయోగపడుతుందని రోగనిర్ధారణ పరీక్షలలో దీని పాత్ర గొప్పదని అన్నారు



విజ్ఞాన శాస్త్రం మానవుని యొక్క జీవనమని మనిషి జీవితంలోని ప్రతి క్షణం ప్రతి విషయము, విజ్ఞాన శాస్త్రముతో ముడిపడి ఉన్నవని విద్యార్థులు ప్రతి విషయాన్ని ఎందుకు ఏమిటి ఎలా అనే పరిశోధనాత్మక ధోరణిలో నేర్చుకోవాలని అన్నారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మధిర టౌన్ ఎస్హై సంధ్యకు సన్మానం

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

మధిర పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఇన్స్ స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన నారబోయిన సంధ్యని మర్యాదపూ ర్వకంగా కలిసి సన్మానించిన మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, మండల సేవల అధ్యక్షులు ఆదూరు శ్రీనివాస్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షులు షేక్ బాజీ, బుచ్చిరెడ్డిపాలెం గ్రామ శాఖ అధ్యక్షులు సంపసాల రామకృష్ణ, మహదేవపురం గ్రామ శాఖ అధ్యక్షులు వరదబోయిన మురళి పట్టణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కోటా డేవిడ్ పాల్గొన్నారు.